నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం, డిసెంబరు 03 2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# రైతుకు దండగా.. దళారీలకు పండగ



## పత్తి కొనుగోళ్లలో దోపిడి.. !

- వ్యాపారుల తీరుతో నష్టపోతున్న రైతులు
- దళారుల చేతుల్లో చిక్కి విలవిలా..
- తూకాల్లోను ఎడాపెడా మోసం
- చోద్యం చూస్తున్న అధికారులు

వ్యాపారులు, దళారీల కాసుల కక్కుర్తికి పత్తి రోజులు బలవుతున్నారు. పత్తి పంట రైతుల చేతికి వచ్చిందంటే ఇక దళారీలకు పండగే... రైతుకు మాత్రం దండగే....పత్తి తూకం దగ్గర నుంచి మార్కెట్ ధర వరకు రైతులు దగాపరుల కోరల్లో చిక్కి విలవిలాడుతున్నారు. సిసిఐ అధికారులకు, పాలకులకు ఎంత మొరపెట్టుకున్నా ఫలితం లేదు. నాణ్యమైన పత్తిని కూడా కొనుగోలు చేయడానికి వ్యాపారులు సవాలక్ష నిబంధనలను. విధిస్తున్నారని రైతులు లబోదిబోమంటున్నారు. ఒకపక్క దిగుబడి తగ్గి, పెట్టుబడును పెరిగి, అప్పుల భూమిలోకి కూరుకుపోయిన తమకు తిప్పలు తప్పడం లేదని అన్నదాతలో ఘోషిస్తున్నారు. దీంతో పత్తిని నిల్వ చేసుకునే మార్గం లేక అయినా కాడికి వ్యాపారులు చెప్పిన రేటుకే తెగ నమ్ము కుంటున్నారు. దీంతో పాలకులు చెబుతున్న మాటలు నీటి మూటలే నని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, రాజకీయ పెద్దల పద్ధతులు మారుతు న్నాయి తప్ప రైతుకు గిట్టుబాటులో న్యాయం జరగటం లేదు.. ఏ ఏడాదికి ఆ ఏడాది వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టినా అప్పుల ఉచ్చులో నుంచి అన్నదాత తప్పించుకోలేక పోతున్నాడు..



వార్త 3 లో...

## 15 నాటికి ప్రధాని ఆవాస్ యోజన ఇల్లు పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**
**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ**
**కాన్ఫరెన్స్లో పాల్గొన్న కమిషనర్,ఎంపీడీవో, గృహ నిర్మాణ శాఖ అధికారులు**



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో** రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా లక్ష ఇళ్ళు గృహప్రవేశాలకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ళు డిసెంబరు 15 నాటికి పూర్తి చేసేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,

## బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించండి

- చంద్రబాబుకు పవన్ విజ్ఞప్తి
- సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించాలని సీఎం చంద్రబాబును ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో బియ్యం మాఫియా మిగతా 3 లో...

## గుంతల రహిత రోడ్లే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడి**
**పల్నాడు జిల్లాలో మరమ్మతులు చేసిన రోడ్లు పరిశీలన**
**రూ. 38.65 కోట్లు పల్నాడు జిల్లాకు కేటాయింపు**



**వినుకొండ, మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా గుంతల రహిత రహదారులే లక్ష్యంగా జరుగుతున్న మరమ్మతు పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. సోమవారం. తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల మరమ్మతు పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా నర్సరరావుపేట మండలం పెట్లూరివారి మిగతా 3 లో...

# రోడ్లు,డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం

**- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి**

**- రూ.2.75. కోట్లతో అభివృద్ధి పనులు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో లో రూ.2 కోట్ల 76 తో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమది కమిషన్ల ప్రభుత్వము కాదు కనుక కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనన్న ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 18వ డివిజన్ లో రూ. 2.76.50 కోట్లతో సిసి రోడ్లు,డ్రైన్ల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, నియోజకవర్గంలో పారిశుధ్య సమస్యలే అధికంగా ఉన్నట్లు గుర్తించామని,రోడ్ల మీదకు మురుగు నీరు చేరి అధ్వానంగా తయారు అవ్వటంతో రూ. 2.76.50 కోట్లతో సిసి రోడ్లు,డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పారిశుధ్య మెరుగు కోసం నిన్నే తడి చెత్త, పొడి చెత్త సేకరించే సుమారు 100 పుష్ కార్ట్ బండ్లను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి కేటాయించామని నగర పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అదేవిదముగా గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు తీసుకున్న మాదిరిగా, ఇప్పుడు తమ ప్రభుత్వంలో ఎవరు కూడా కమిషన్లు తీసుకోవటం లేదు కనుక కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వీటి పనులను,నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాతల సాంబ, నిమ్మల వెంకట రమణ, సుఖవాసి శ్రీనివాస్ ,ఆళ్ల హరి,వనమా నరేంద్ర,సానం రమేష్ తదితరులు పాల్గొన్నారు ఏడుగొందుల సందు , చల్లా వారివీధి - రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం. చేపడుతున్నట్లు చెప్పారు.ఏడుగొందుల సందులో రూ.21.50 లక్షలతో సీసీ డ్రైన్లు ఆర్ సిసి కల్వర్ట్ లను నిర్మిస్తామన్నారు.వెలగచెట్టు వీధి నుండి ఆర్ అగ్రహారం వరకు రూ.25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం. చేపడతామన్నారు.మాజేటి కంపెనీ రోడ్డులోని మదర్ థెరిస్సా విగ్రహం నుండి "వై" జంక్షన్ కల్వర్ట్ వరకు రూ.50 లక్షలతో సీసీ రోడ్లు డ్రైయిన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.. ఎత్తు రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి వాటర్ ప్లాంట్ వరకు రూ.50 లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రైయిన్ల నిర్మాణం చేస్తచేస్తామన్నారు ఆర్ అగ్రహారంలోని లక్ష్మీనరసింహస్వామి గుడి రోడ్డును రూ.80 లక్షలతో సీసీ రోడ్ల డ్రెయిన్ నిర్మాణం. చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## దుగ్గిరాల మండల గ్రామాల్లో ఘనంగా పోలి పౌర్ణమి వేడుకలు..

**దుగ్గిరాల, మేజర్ న్యూస్** దుగ్గిరాల మండల గ్రామాలలో సోమవారం పోలీ పౌర్ణమివేడు కలను మహిళలు ఘనంగా నిర్వహించారు. కార్తిక మాసం ముగింపు సందర్భంగా నెల రోజుల పాటు పుణ్యస్నానాలు చేసిన భక్తులు చివరి రోజుపోలీ స్వర్గాన్ని పరిష్కరించుకుని నదీ స్నానం ఆచరించి ఆవు నేతితో ముంచిన వత్తులను అరటి దోప్పలలో పెట్టి వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. తదుపరి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక మాస శోభ



**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ శ్రీనివాసనగర్లో వేంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత నెల రోజులు నుండి కార్తీక మాసం సందర్భంగా నేడు మార్గశిర పోలీ స్వర్గం కోనేరు ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసి ఉదయం 4:30 గంటలకు విశేషంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున దేవస్థానం వారు ఏర్పాటుచేసిన కోనేటిలో2 అరటి దుప్పల్లో దీపాలు వెలిగించి వదిలి పెట్టి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చక స్వామి శ్రావణ్ కుమార్ పోలీస్వర్గం కోనేరు విశిష్టత మరియు పోలి కథ భక్తులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు ట్రెజరర్ రామకోటేశ్వరరావు కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మండల గ్రామాల్లో పామాయిల్ మొక్కల నాటేందుకు శ్రీకారం




దుగ్గిరాల,మేజర్ న్యూస్.దుగ్గిరాల మండలపరిధిలోని. పెదకొండూరు గ్రామంలో సోమవారం త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీకి సంబంధించిన పామాయిల్ మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన కమ్మెల శ్రీనివాస్ ఏడు ఎకరాల్లో ఈ మొక్కలను ప్రభుత్వ రాయితీ తో తీసుకొని సాగు చేయడానికి ప్రారంభించారు .ఎకరానికి 57 మొక్కలు చొప్పున మొక్కలను నాటారు .ఈ కార్యక్రమంలో కంపెనీ ఏజీఎం చంద్రబాబు ఏరియా మేనేజర్ నవీన్, క్లస్టర్ మేనేజర్ ఎం. రామకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏఎన్ యు క్రీడాకారునికి కాంస్య పతకం



ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అంతర విశ్వవిద్యాలయాల సౌత్ వెస్ట్ జోన్ పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మూడవరోజు వర్సిటీ క్రీడాకారుడు కాంస్య పతకం గెలుపొందారు. పోటీల మూడవరోజు ఫలితాలను పోటీల నిర్వాహక కార్యదర్శి, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్ వెల్లడించారు. 96 కేజీల కేటగిరిలో మదురై కామరాజ్ యూనివర్సిటీ క్రీడాకారుడు అశ్విన్ 300 కేజీల బరువులు ఎత్తి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. తిరువల్లూరు యూనివర్సిటీ క్రీడాకారుడు జె. దీర్షన్ 298 కేజీల బరువులెత్తి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. నాగార్జున యూనివర్సిటీ క్రీడాకారుడు ఏ. అరునేష్ బాబు 297 కేజీల బరువులెత్తి కాంస్య పతకం సాధించాడు.102 కేజీల విభాగంలో సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ క్రీడాకారుడు వైష్ణవ్ సాహసి ఠాకూర్ 321 కేజీల బరువులెత్తి బంగారు పతకాన్ని గెలుపొందారు. బెంగళూరు సిటీ యూనివర్సిటీకి చెందిన క్రీడాకారుడు 311 కేజీల బరువులెత్తి వెండి పతకాన్ని గెలుచుకున్నారు. కొలహపూర్ లోని శివాజీ యూనివర్సిటీ క్రీడాకారుడు రాజేంద్ర 306 కేజీల బరువులెత్తి కాంస్య పతకం సాధించాడు.

**నేటితో ముగింపు**

అంతర విశ్వవిద్యాలయాల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మంగళవారంతో ముగుస్తాయని ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ తెలిపారు.

# గ్రామీణాభివృద్ధి విభాగంలో డాక్టరేట్ ప్రధానం

ఏ ఎన్ యు /పెదకాకాని, మేజర్ న్యూస్:-ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని గ్రామీణాభివృద్ధి విభాగంలో నెల్లూరు జిల్లా లోని గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు: యానాది తెగల అధ్యయనం పై సుదీర్ఘమైన పరిశోధనలు చేసినందుకుగాను చెరుకూరు సునీల్ కుమార్ కు పిహెచ్. డి. ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. సునీల్ కు పరిశోధనలో పర్యవేక్షకులుగా ఆచార్య వి. దివ్యతేజోమూర్తి వ్యవహరించారు. ఈ సందర్భంగా అధికారులు విభాగం అధ్యాపకులు, పరిశోధకులు సునీల్ కు అభినందనలు తెలియజేశారు.





నియోజకవర్గంలోని ఈపూరు మండలంలో కొచ్చెర్ల గ్రామాలలో.అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర సందర్భంగా. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సెంట్రల్ ఆంధ్ర కో - కన్వీనర్ నిశ్శంకరావు శ్రీనివాసరావు, పట్టణ, మండల మరియు స్థానిక నాయకులు.

ఈపూరు మేజర్ న్యూస్ , వినుకొండ

# రైతుకు దండగ - దళారీలకు పండగ

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గుంటూరు, పల్నాడు ప్రాంతంలో మాచర్ల, తదితర ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లో రైతు నిలువునా దగాకు గురవుతున్నాడు.పత్తి కొనుగోళ్లలో వ్యాపారులు, దళారులు, బ్రోకర్లు రైతులను అందినకాడికి దోచుకుంటున్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతుకు సరైన న్యాయం జరగడం లేదు. ప్రభుత్వాలు, పద్ధతులు మారినా, రైతులకు పంట విక్రయాల్లో న్యాయం జరగకపోగా తీవ్రంగా నష్టోపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మే వరకు రైతన్న అడుగడుగునా దోపిడీకి గురవుతున్నాడు. అప్పులు తెచ్చి పంటలు పండించినా ఆ ఫలితాన్ని రైతులు అందుకోలేక పోతున్నారు. ఇకనైనా రైతును మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు అన్నదాతలు అధికారులను కోరుతున్నారు. ఆరుగాలం కష్టపడి విత్తనం పెట్టిన నాటి నుంచి పంట పండించి తీరా ఆ పంటను అమ్ముకునేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. అడ్డగోలుగా వ్యాపారులు, మిల్లుల యజమానులు తేమ శాతమంటూ ఇతర కారణాలు చూపుతూ మద్దతు ధర ఇవ్వడం లేదు. దీంతో రైతులు చేసేది లేక పత్తిపంటను దళారులు చెప్పిందే వేదంగా నమ్మి తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని తమకు న్యాయం చేయాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

పల్నాడు, గుంటూరు జిల్లాలో రైతుకు న్యాయం జరిగేది ఎన్నడు. ప్రభుత్వాలు మారినా, పద్ధతులు మారినా, మార్కెట్ కమిటీ మారినా, రైతుకు న్యాయం జరగడం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మే వరకు రైతన్న అడుగడుగునా దోపిడీకి గురవుతున్నాడు. అప్పులు తెచ్చి పంటలు పండించినా ఆ ఫలితాన్ని రైతులు అందుకోలేక పోతున్నారు. ఇకనైనా రైతును మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. ఆరుగాలం ప్రకష్టపడి విత్తనం పెట్టిన నాటి నుంచి పంట పండించి తీరా ఆ పంటను అమ్ముకునేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. అడ్డగోలుగా వ్యాపారులు, మిల్లుల యజమానులు రైతులను అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**◆ ప్రభుత్వం హెచ్చరించినా తీరు మారని మిల్లు యజమానులు..**

గతంలో మార్కెట్ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పత్తి కేంద్రాల్లోని కార్యదర్శులు రైతులకు మార్కెట్‌లో పత్తి రేటుకు ఏదో సాకు చెప్పి మిల్లులోకి వచ్చాక మరో రేటు వేయొద్దని జిల్లా మార్కెట్ అధికారి సూచించారు. కొనుగోళ్లలో రైతులకు అన్యాయం చేయవద్దని, రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించినా మిల్లుల యజమానులు రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**◆ ఇదోరకం దోపిడీ...**

రైతులు మార్కెట్‌కు తీసుకురావాలంటే మధ్యవర్తుల్లా చలామణి అవుతున్న అత్తిదారులు రైతుల నుంచి రూ.6500కు కొనుగోలు చేస్తున్నారు. అదే పత్తిని తమ బినామీ పేర్ల మీద సీసీఐకు రూ.7500చొప్పున అమ్ముకుంటున్నారని రైతు లు, రైతు సంఘ నాయకులు వాపోతున్నారు..

అంతేకాకుండా రైతుల నుంచి క్యాష్ కటింగ్ అని ఇంకా ఇతర కటింగ్‌లను రైతులపై వేసి మోసం చేస్తున్నారు. ఈ దోపిడీ చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు నేరుగా సీసీఐకు అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టాలని, రైతులను దోపిడీకి గురికాకుండా చూసుకోవాలని కోరారు.

**◆ మిల్లు యాజమాన్యం సైతం మోసం...**

రైతులు దూర తీరాల నుంచి తీసుకురావడానికి ట్రాలీ వ్యానులను ఆశ్రయిస్తున్నారు. ఈ ట్రాలీ వాహనదారులు మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై నేరుగా మిల్లుకు తీసుకొస్తున్నారు. రైతుల నుంచి పత్తిని రూ.6400 నుంచి రూ.6,600వరకు కొనుగోలు చేసి అదే పత్తిని బినామీ పేర్లతో సీసీఐకు అమ్ముకుంటూ రూ.లక్షల్లో లాభాలు గడుస్తున్నారని రైతులు తెలిపారు. సీసీఐలో నేరుగా అమ్ముకునేలా చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు కోరుతున్నారు. గుంటూరు, మాచర్ల పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల్లో పత్తి సేకరణకు పత్తి వ్యాపారులు ఇండ్ల దగ్గరికి వెళ్లి పత్తి కొనుగోలు చేస్తున్నారు. ఆ పత్తిని దగ్గర్లో ఉన్న మార్కెట్‌కు తీసుకొచ్చి సీసీఐకి అమ్ముకొని అధిక మొత్తంలో లాభాలు గడిస్తున్నారు. కౌలు రైతులు సీసీఐకు అమ్ముకోలేక వ్యాపారులకు అమ్ముకొని మోసపోతున్నారు. కౌలు రైతు పత్తిని సీసీఐ కొనేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రైతులు దూరం నుంచి మార్కెట్‌కు తీసుకురాలేక మార్కెట్‌లో రేటు తెలియకుండా వ్యాపారస్తులు మధ్యపెట్టి రూ.6500 మాత్రమే పడుతుందని చెప్పి వారి నుంచి అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారు.

**◆ నామమాత్రంగా మార్కెట్ కమిటీ..**

రైతుల కోసం ఏర్పడిన మార్కెట్ కమిటీ రైతులకు ఎలాంటి న్యాయం చేయడం లేదని పలువురు వాపోతున్నారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పత్తి రైతులకు పత్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు. రైతులు మోసానికి గురికాకుండా చర్యలు తీసుకోవడం లేదని, ఇకనైనా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. రైతులు మార్కెట్‌కు వస్తే తమకు గిట్టుబాటు ధర అందుతుందని కొన్ని నెలలుగా ఎదురు చూశారు. కానీ కమిటీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గుంతల రహిత రోడ్లే కూటమి ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పాలెం వద్ద రోడ్ల మరమ్మతు పనులను మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పరిశీలించారు. గుంతల రహిత రహదారుల లక్ష్యంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మరమ్మత్తుల పనులు చేపట్టాం : అని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి చెప్పారు.పల్నాడు జిల్లాలో గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రూ. 38.65 కోట్లతో 133 పనులకు గాను 935 కిలోమీటర్ల మరమ్మత్తు పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రూ. 861 కోట్ల నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా.సంక్రాంతికి గుంతలు రహిత రహదారుల లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నేడు రోడ్లు అధ్వాన్న స్థితికి చేర్యాయని విమర్శించారు..గతంలో కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించక పనులు కూడా నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రాష్ట్రంలో దాదాపు 3,300 కిలోమీటర్లు పిపిపి మోడల్ లో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసాం.. ఫీజిబిలిటీ ఆధారంగా 4 లైన్ల రోడ్లను నిర్మిస్తాం..ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి అని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. చదలవాడ అరవింద్ బాబు, ఆర్డీవో మధులత, ఆర్ అండ్ బి జిల్లా అధికారి రాజా నాయక్, ఆర్ అండ్ బి డి. ఈ.ఈ నరేందర్ రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, ఆర్ అండ్ బి.ఏ ఈ లు గణేష్ కుమార్, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## 15 నాటికి ప్రధాని ఆవాస్ యోజన ఇల్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీడీవోలు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసెంబరు మూడవ వారంలో రాష్ట్రంలో పీఎంఏవై ద్వారా నిర్మించిన లక్ష గృహాలు ఒకేసారి ప్రారంభించనున్నారని, దీనిలో జిల్లాలో 4,452 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే 2,400 ఇళ్ళు పూర్తి అయ్యాయన్నారు. వివిధ దశల్లో ఉన్న మిగతా 2,052 ఇళ్ళు నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేసేలా కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ లే అవుట్లలో అప్షన్ 3 క్రింద నిర్మిస్తున్న ఇళ్ళు నాణ్యతలో రాజీ లేకుండా నిర్దేశిత మార్గదర్శకాలు, ప్రమాణాల ప్రకారం నిర్మాణం జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో సక్షమ్ ద్వారా మంజూరు చేసిన మౌలిక సౌకర్యాల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పనుల పర్యవేక్షణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పోషణ్ వాటికలు, రెయిన్ హార్వేస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా విద్యాశాఖ, పంచాయితీ, అంగన్వాడీ, వైద్యారోగ్యశాఖ సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. బాల్యవివాహాలు ప్రయత్నాలు జరిగితే దానిలో భాగస్వాములైన అందరిని బైండవర్ చేయాలన్నారు. బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు తల్లిదండ్రులకు, మతపెద్దలతో పాటు, వివాహాలకు సామగ్రి సరఫరా చేసే వ్యక్తులకు అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలన్నారు. మండల, గ్రామస్థాయిలో బాల్యవివాహాల నివారణ కమిటీ సమావేశాలు సంబంధిత అధికారులతో క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అపార్ ఐడీల క్రియేట్ ప్రక్రియ ను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డిసెంబరు 7వ తేదిన ఘనంగా నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్సీపీఐ, గృహాల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ ధరఖాస్తులు పరిశీలించి సక్రమంగా పరిష్కరించాలన్నారు. ఐటీ, ఇతర కంపెనీల ఏర్పాటుకు అనుకూలమైన స్థలాలు, భవనాలు వివరాలు నిర్దేశిత ఫార్మెట్ లో బుధవారం నాటికి అందించాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతం అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, రక్షిత నీరు సరఫరా వివరాలు పీఆర్ యాప్ లో నమోదు అయ్యేలా ఎంపీడీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ, హౌసింగ్ పీడీ ప్రసాదు, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్ బాబు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, డ్వామా పీడీ శంకర్, డీఈఓ రేణుకా, సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మీ, ఏపీఎంఐపీ అధికారి వజ్రశ్రీ, డిప్యూటీ లేబర్ కమిషనర్ గాయత్రి, భూగర్భజలవనరులశాఖ డీడీ వందనం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మీ, డీపీఓ సాయి కుమారు, విభిన్న ప్రతిభావంతుల ఏడీ సువార్త, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, డీసీపీఓ విజయ కుమార్ పాల్గొన్నారు.

# బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించండి

(మొదటి పేజీ తరువాయి)

చెలరేగిపోయిందని, దేశ భద్రతకు సైతం ముప్పు వాటిల్లేలా ఈ స్మగ్లింగ్ సాగిందని ఆయనకు వివరించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో సుమారు రెండు గంటల పాటు పవన్ భేటీ అయ్యారు. కాకినాడ కేంద్రంగా విదేశాలకు బియ్యం అక్రమ రవాణా అంశంపై ప్రధానంగా చర్చించారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి రూ. కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని అన్నారు. గత మూడేళ్లలో ఒక్క కాకినాడ పోర్టు నుంచే రూ.48,537 కోట్ల విలువ చేసే బియ్యం ఎగుమతి కావడం మాఫియా విపరీత ధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు. రేషన్ మాఫియాకు కళ్లెం వేసే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదని, తన పర్యటన సమయంలోనూ ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ఆఫ్రికా దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి రూ.కోట్లు కూడబెడుతున్నారని, రాష్ట్రంలో ఏ పోర్టులో జరగని విధంగా కాకినాడ పోర్టులోనే గత ప్రభుత్వ హయాంలో బియ్యం ఎగుమతి జరిగిందని అన్నారు. సమగ్ర విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తీసుకురావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా ఇద్దరు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఢిల్లీ పరిణామాలపైనా, నామినేటెడ్ పదవుల నాలుగో జాబితా విడుదలపైనా నేతలు చర్చించినట్లు సమాచారం.

# టీడీపీ, సీనియర్ నాయకుడు శాఖమూరి పేరయ్య మరణం తీరని లోటు: చీఫ్ విప్ జీవీ



ఈపూరు మేజర్ న్యూస్ శాఖమూరి పేరయ్య సంతాప సభలో పాల్గొన్న జీవీ, చదలవాడ అరవిందబాబు, మక్కెన తెలుగుదేశం పార్టీ, ఇనుమెళ్ల గ్రామాభివృద్ధికి శాఖమూరి పేరయ్య మరణం తీరని లోటన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆయన అకాల మరణం బాధగా ఉందని, ఉన్నంతకాలం రాజకీయాల్లో ఉత్సాహంగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్న అజాత శత్రువుగా పేరయ్య సేవలను స్మరించుకున్నారు. ఈపూరు మండలం ఇనుమెళ్లలో సోమవారం జరిగిన శాఖమూరి పేరయ్య పెద్దకర్మ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పేరయ్య విగ్రహాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెనోతో కలసి జీవీ ఆవిష్కరించారు. తర్వా త సంస్మరణ సభలో చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ శాఖమూరి పేరయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన పెదనాన్న గోనుగుంట్ల పెదబ్రహ్మయ్య ఆశీస్సులు, ప్రోత్సాహంతో పేరయ్య రాజకీయాల్లో ముందుకు నడిచారన్నారు. తానూ పెదబ్రహ్మయ్య ఆశీస్సులతోనే ఎమ్మెల్యే కాగలిగానన్నారు. తాను 3సార్లు ఎమ్మెల్యేగా కావడంలో శాఖమూరి ఆశీస్సులు ఉన్నాయని, తమ కుటుంబం కోసం 5 ఎన్నికల్లో కష్టపడి పనిచేశారన్నారు. ఇనుమెళ్ల నుంచి మంచి మెజార్టీ ఇవ్వడానికి కృషి చేశారన్నారు. గ్రామానికి ఎప్పుడొచ్చినా వ్యక్తిగత పనులకంటే అభివృద్ధి గురించే మాట్లాడేవారన్నారు. ఆలయాలు, పాఠశాలల గురించే ప్రస్తావించేవారని తెలిపారు. భవిష్యత్తులో పేరయ్య కుమారుడిగా శాఖమూరి అర్జున్ కూడా గ్రామాభివృద్ధికి పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యం, అభివృద్ధిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పేరయ్య లేని లోటు మిగిలిన వారంతా భర్తీ చేయాలని సూచించారు. ఆలయాలకు గతంలో ఇచ్చిన నిధులు సరిపోవని తన దృష్టికి తెచ్చారని, సీఎం చంద్రబాబుతో మాట్లాడి మరికొన్ని నిధులు తెస్తానని, విరాళాలు సేకరించడానికి ఇనుమెళ్ల అభివృద్ధి కమిటీ కృషి చేయాలన్నారు. గ్రామాభివృద్ధి, దేవాలయాల అభివృద్ధే ధ్యేయంగా వారంతా కృషి చేయాలని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాపర్ల జగ్గారావు, శాఖమూరి రామ్మూర్తి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నృసింహుని ముక్కోటి ఉత్సవ పోస్టర్లు ఆవిష్కరణ

### ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్. ఆలయ ఈవో రామకోటిరెడ్డి



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి శ్రీ లక్ష్మీ నర సింహస్వామి వారి దేవస్థానంలో జనవరి 10వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్స్, ఆహ్వాన పత్రికలను సోమవారం ఆవిష్కరించారు. ఉండవల్లిలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నివాస గృహంలో మంత్రి లోకేష్ చేతుల మీదగా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం పోస్టర్, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు స్వామివారి శేష వస్త్రం, పూలదండ, ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, వేద పురుషులు ఆశీర్వచనం చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ముక్కోటి ఉత్సవానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి లోకేష్ ఆలయ అధికారులకు సూచించారు. ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించి ఏమైనా అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి ఏ రామకోటిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపినప్పటికీ అడిగేది ఎవరు ?

### అడ్డగోలు పార్కింగ్

### ఇలా అయితే పాదా చారులు నడిచేది ఎలా..

### అక్రమణలపై సంబంధిత అధికారులు చర్యలేవి?



పెదకాకాని, మేజర్ న్యూస్:–

పెదకాకాని సెంటర్లో ఆక్రమణలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. అంబేద్కర్ సెంటర్ నుండి గౌడపాలెం రోడ్డు వరకు ఉన్న సర్వీసు రోడ్ లో మార్జిన్లను ఆక్రమించుకొని మరి వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వెనిగండ్ల వెళ్లే వైపు, విజయవాడ వెళ్లే వైపు, అదేవిధంగా శివాలయం రోడ్డు వైపు, ఆటోలు, ద్విచక్ర,ఫోర్ వీల్స్ వాహనాలను రోడ్డు మధ్యలోనే అడ్డుపెట్టి ట్రాఫిక్కుకు అంతరాయం కలుగ చేస్తున్నారు. దీనివలన పాదాచారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తోంది. రహదారిని ఆక్రమించి నో పార్కింగ్ జోన్ లో వాహనాలను నిలువెదల చేసే వారికి జరిమానా విధించి వారిపై చర్యలు తీసుకునే నాధుడు కనిపించడం లేదు. ప్రధానంగా సంబంధిత అధికారులు, పోలీస్ శాఖల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోంది. రోడ్డు మార్జిన్లకు అవతల పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒక ప్రక్క అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగిపోతున్న పట్టించుకునే పరిస్థితులు లేవు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు పాదాచార్యులు కోరుచున్నారు.

# అప్పు తీర్చమంటే ఎంపీ వైఎస్ అవినాష్ పేరు చెప్పి బెదిరిస్తున్నారు

### పేద రైతుల భూములు ఆక్రమించి ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించారు

### మంత్రి నారా లోకేష్ 48వ రోజు ప్రజాదర్బార్ లో ప్రజల విన్నపాలు

### సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని మంత్రి భరోసా





తాడేపల్లి మేజర్ న్యూస్: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 48వ రోజు ప్రజాదర్బార్ కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తన వద్ద తీసుకున్న అప్పు చెల్లించకుండా వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ మధు పేరు చెప్పి బెదిరిస్తున్నారని సత్యసాయి జిల్లా తూపల్లికి చెందిన సి.అమ్మాజీ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఏడాది క్రితం పులివెందులకు చెందిన షేక్ సాయి అనే వ్యక్తికి దశలవారీగా రూ.40 లక్షల వరకు అప్పు ఇచ్చాం. ఇప్పటి వరకు రూపాయి కూడా చెల్లించక పోగా.. మాపై వేధింపులకు పాల్పడుతు న్నాడు. తాము వైసీపీ వ్యక్తులమని, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మధు అనుచరులమంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు తమకు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం, దరిమడుగులో పేద రైతులకు చెందిన 13.70 ఎకరాలను ఆక్రమించి మాజీ మంత్రి, వైసీపీ నేత ఆదిమూలపు సురేష్, అతని సోదరుడు ఆదిమూలపు సతీష్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించారని, విచారించి తగిన న్యాయం చేయాలని గ్రామానికి చెందిన బట్టగిరి వెంకట రామాంజులరెడ్డి, దర్శికి చెందిన కేసరి రంగలక్ష్మమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. 2003 ఏడాదిలో ఆదిమూలపు సురేష్ తండ్రి దివంగత ఆదిమూలపు శ్యామ్యూల్ జార్జ్.. సర్వే నెంబర్ 841/1లో ఆరుగురు పేదరైతులకు చెందిన భూములను తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అనంతరం ఆయా భూముల్లో డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించి రైతులకు ద్రోహం చేశారు. సదరు భూముల కోసం 15 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని, ఏ అధికారి ఇంతవరకు స్పందించలేదని కన్నీటి పర్యంత మయ్యారు. విచారించి తమ భూములు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 1,800 మందికి వేతనాల పెంపుతో పాటు సర్వీస్ తో కూడిన (ఫిక్సెడ్ టెన్యూర్ ఎంప్లాయ్) వర్తింపజేయాలని రూరల్ డెవలప్ మెంట్ డిపార్ట్‌మెంట్(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై భారం పడకుండానే ఆప్కాస్ ద్వారా ఎఫ్ టీఈ కన్వర్షన్ చేసి ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి హామీ ఇచ్చారు. సౌదీ అరేబియాలో అక్రమ నిర్బంధానికి గురైన తన భర్త షేక్ ఇస్మాయిల్‌ను విడిపించి స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా తంగెళ్లమూడికి చెందిన షేక్ నగీన మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. నా భర్త ఏడేళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లి రొవాడ ఖలీద్ బిన్వాలిద్ లో డ్రైవర్ గా పనిచేస్తున్నారు. సదరు కారు ప్రమాదానికి గురైంది. ఆ ప్రమాదంలో ఎలాంటి నష్టం జరగలేదు. తన భర్త తప్పులేకపోయినా కారు యజమాని కేసు నమోదుచేయడంతో పాటు తన భర్త పాస్ పోర్ట్ స్వాధీనం చేసుకుని రూ.7 లక్షలు నగదు డిమాండ్ చేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తన భర్తను స్వదేశానికి తీసుకువచ్చేలా సాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజారవాణ శాఖలో రెగ్యులర్ డ్రైవర్లుగా నియామక పత్రాలు పొందిన తమకు పూర్తి జీతం మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ డ్రైవర్లుగా పనిచేస్తున్న తమను గతేడాది క్రమబద్ధీకరించారు. అయితే 14 నెలలుగా పూర్తి జీతం రాక ఇబ్బందులు పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి భరోసా ఇచ్చారు. మంగళగిరి పట్టణం లోని ఆటోనగర్, ఆల్ఫా సెంటర్, శ్రీ బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్ ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణంతో పాటు పూర్తి నిడివిగల రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయా ప్రాంతాల నివాసితులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి డ్రైనేజీ నీటిని మళ్ళించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# ఎర్రబాలెంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

## మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



మంగళగిరి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు టీడీపీ నాయకులు సోమవారం ఉదయం అందించారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన గద్దం నాగమల్లేశ్వరికి 37,539 వేలు, బీమా పద్మావతికి 69,782 వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కులను లబ్ధిదార కుటుంబ సభ్యులకు టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న బాధితులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోటపార్థసారథి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ మంత్రి నారా లోకేష్ చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు.గడిచిన వైకాపా ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని మడిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఈపూరి పెద్దబ్బాయి, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు ఆకుల పానకాలరావు, మండల రైతు ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, ఆకుల పానయ్య, కట్టెపోగు ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ప్రేమించండి - ఆనందంగా జీవించండి



Prof. Vijetha speaking at Sports Day of Chetana, Sri Venkateswara Bala Kuteer.

గుంటూరు మేజర్ న్యూస్: ప్రకృతిని ప్రేమించి,ఆనందంగా జీవించండని చిప్స్ ప్రొఫెసర్ డాక్టర్ పి విజేత అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిప్స్ ప్రొఫెసర్ డాక్టర్ పి. విజేత మాట్లాడుతూ, స్క్రీన్ సమయాన్ని తగ్గించి, శారీరకదృఢత్వాన్ని పెంచే క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమానికి విచ్చేసిన బాలకుటీర్ పూర్వ విద్యార్థిని, చిప్స్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ సింధు వైష్ణవి మాట్లాడుతూ, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని, గెలుపు కోసం ప్రయత్నించాలని, ఆత్మవిశ్వాసంతో విజయపథంలో ముందుకు సాగాలని సూచించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన బాలకుటీర్ పూర్వవిద్యార్థి, మెర్క్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఏరియా బిజినెస్ మేనేజర్ పి.రాజేష్ మాట్లాడుతూ, మనం నేర్చుకున్న విలువలే మన విజయానికి పునాదులని, దృఢమైన సంకల్పం ఉంటే అసాధ్యమనేది ఏదీ ఉండదని కథ ద్వారా విద్యార్థులకు వివరించారు.బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్ మంగాదేవి మాట్లాడుతూ, ఒత్తిడిని అధిగమించడంలో క్రీడలు ప్రముఖ పాత్రను పోషిస్తాయని, అటువంటి క్రీడలను ఆడటం ద్వారా ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం, సహనం, పట్టుదల, ఏకాగ్రత వంటి గొప్పలక్షణాలు అలవాడతాయని తెలియజేశారు. అతిథుల చేతుల మీదుగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది.బాలకుటీర్ సిఏఓ దుర్గారఘురామ్ , చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి విజేతలను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జున రావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ ఎంఎస్ ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీల్ కుమార్ తో భేటీ



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఎంతో ప్రాధాన్యత కలిగిన ఏపీ ఎం ఎస్ ఐ డి సి హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తూ గుంటూరు లో ఏపీఎంఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమింపబడ్డ ఎం.సునీల్ కుమార్ ని ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు ఎంతో నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ మన్ననలను పొందుతున్న సునీల్ కుమార్ గుంటూరు రావడం చాలా ఆనందదాయకమని విధులే కాకుండా ఉద్యోగ హక్కుల కోసం కూడా ఆయన చేయు ప్రయత్నం అభినందనీయమని వినుకొండ రాజారావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జయప్రకాష్, శివకుమార్, నాగేశ్వర రెడ్డి, రామకృష్ణ, వెంకట్రావు, బ్రహ్మ య్య,తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వ నమోదు పై సమీక్షా సమావేశం

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం.సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్ నుండి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సభ్యత్వము గురించి ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిగా చేర్పించాలన్నారు.ఇప్పటికే రాష్ట్ర వ్యాపతంగా 60 లక్షల సభ్యత్వాలు జరిగాయి అని, మన నియోజకవర్గంలో 27వేల సభ్యత్వాలు జరిగాయి కనుక సభ్యత్వ నమోదును ఇక వేగవంతం చేయాలనీ ఎమ్మెల్యే ఆదేశించారు.

అదేవిధంగా ప్రతి డివిజన్ కమిటి సభ్యులు స్థానిక సమస్యలను గుర్తించాలని,ప్రజలకు జవాబు దారితనముగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ పరిసిలకులు సింహాద్రి కనకాచారి మరియు డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు,కార్పొరేటర్ అభ్యర్థులు పార్టీ నేతలు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించకపోతే మెమోలిస్తాం

## గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ లో అందించిన ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరించకుంటే క్షేత్రాధికారితో పాటు సంబంధిత జిల్లా అధికారికి కూడా మెమోలు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ హెచ్చరించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , గంగరాజు , గుంటూరు ఆర్డిఓ కే.శ్రీనివాస రావు ప్రజల నుండి 153 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి అర్జీని నాణ్యతగా పరిష్కరించాలన్నారు. సక్రమంగా పరిష్కరించకుండా అసమగ్ర సమాచారంతో పిటిషనర్ కు వివరాలు పంపి పిటీషన్ క్లోజ్ చేస్తే సంబంధిత క్షేత్ర సిబ్బందితో పాటు జిల్లా అధికారికి కూడా మెమో జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు ప్రతి సోమ వారం సమయపాలన పాటిస్తూ పిజిఆర్ఎస్ కు హాజరు కావాలన్నారు. ముందస్తు అనుమతి తీసుకోనిదే గైర్హాజరైతే అట్టి అధికారికి షోకాజు నోటీసు జారీ చేయడం జరుగుతుందన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించడం జరిగింది. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్థితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెప్ట్ వరకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి కౌంటరు దాఖలు చేయని వారు డిసెంబర్ 5 వ తేది లోపు డ్రాఫ్టు కౌంటరు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శేషశ్రీ , డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డీడీ వందనం , డి ఎస్ ఓ కోమలి పద్మ , డిఇఓ రేణుక, డిడి సోషల్ వెల్ఫేర్ మధుసూదన్ రావు, డి యం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**
మండలం లో 3748 ఎకరాలలో వారి పంట సాగు చేశారని, వరి పై ఫెంగల్ తుఫాన్ ప్రభావం అంతగా లేదని మండల ఏవో అరుణ తెలిపారు. వరి పంట పొలాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కడక్కడ వరి పడి పోయినట్లు గమనించామన్నారు.వర్షం ఎక్కువగా లేకపోవడం వలన పడిపోయిన వరి పంటకు ఎటువంటి నష్టం ఉండదన్నారు.అయితే ముందు జాగ్రత్తగా 5% ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని తెలిపారు. పసుపు మరియు మిరప పంటలలో వేరు కుళ్లుడు వంటివి రాకుండా వుండాలంటే కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందు ను 3- 5 గ్రా లీటరు నీటికి కలిపి బాగా తడేచెట్టు గా మొక్కల మొదళ్ళ లో పోయాలని తెలిపారు.

# రూ.11,467 కోట్లతో అమరావతి అభివృద్ధి పనులు

## పురపాలక శాఖ మంత్రినారాయణ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
రాజధాని అమరావతిలో రూ.11,467 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈమేరకు సీఆర్‌డీఏ అథారిటీ అనుమతించిందని చెప్పారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ 41వ అథారిటీ సమావేశం జరిగింది. మొత్తం 23 అంశాల అజెండాగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ భేటీకి మంత్రి నారాయణ హాజరయ్యారు. భేటీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.2,498 కోట్లతో రహదారి పనులు, రూ.1508 కోట్లతో పాలవాగు, కొండవీటి వాగు చేపట్టనున్నట్లు తెలిపారు. మూడు రిజర్వాయర్ల నిర్మాణానికి, సీఆర్‌డీఏ పరిధిలో రూ.3,523 కోట్లతో భవనాల నిర్మాణానికి సీఆర్‌డీఏ అథారిటీ అనుమతించిందన్నారు. రాజధానిలో గెజిటెట్, నాన్ గెజిటెడ్ అధికారులు, సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు భవనాల నిర్మాణం చేపడతామన్నారు. ఐదు ఐకానిక్ టవర్లకు ఈ నెల 15లోపు డిజైన్లు వస్తాయన్న మంత్రి.. నెలాఖరులోపు డిజైన్లు ఆమోదం పొందితే టెండర్లు పిలుస్తామన్నారు.

# జే.బీ.ఆర్ విక్టరీ పుస్తక ఆవిష్కరణ



**జూలకంటి నాగిరెడ్డి, దుర్గాంభ ల రాజకీయ ప్రయాణం గురించి వివరించిన రచయిత.**

**ఎన్నికల సమయంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎదుర్కొన్న సమస్యల గురించి వివరణ.**

**జే.బీ.ఆర్ విక్టరీ పుస్తకంలో ఆసక్తికర అంశాలను వివరించిన రచయిత పాగళ్ల చంద్రశేఖర్.**

వెల్దుర్తి మేజర్ న్యూస్ :
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి 2024 ఎన్నికలలో గెలిచిన విధానంపై రచయిత పాగళ్ల చంద్రశేఖర్ జే.బీ.ఆర్ విక్టరీ అనే పుస్తకాన్ని రూపొందించారు. ఆ పుస్తకంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ముందు నుండి ఎదుర్కొన్న కష్టాలను మొదలుకొని గెలిచిన తరువాత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన విధానం వరకు జరిగినా ఆయన ప్రయాణం గురించి వివరించారు. అదేవిధంగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తల్లిదండ్రులు జూలకంటి నాగిరెడ్డి మరియు జూలకంటి దుర్గాంభ ల రాజకీయ ప్రయాణం గురించి కూడా పుస్తకంలో లిఖించారు. జూలకంటి నాగిరెడ్డి మరియు నందమూరి తారకరామారావు ల అనుబంధం గురించి కూడా లిఖించడం విశేషం.




ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో రచయిత పాగళ్ల చంద్రశేఖర్.

ఎన్నికల సమయంలో జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎదుర్కొన్న ఆరోపణల గురించి కూడా జే.బీ.ఆర్ విక్టరీ పుస్తకంలో వివరించారు. జే.బీ.ఆర్ విక్టరీ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని పలనాడు వీరుల తిరుణాల సందర్భంగా కారంపూడిలో ఆవిష్కరించారు. తన గురించి పుస్తకం రచించినందుకు రచయిత పాగళ్ల చంద్రశేఖర్ ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు పలువురు తెదేపా నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని నిర్ణయం**

**కాకినాడ పోర్టులో అయిదు వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఏర్పాటుపై విచారణకు ఆదేశం**

**రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం**

**పోలీస్, రవాణా, సివిల్ సప్లైస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష**



**గుంటూరు, మేజర్ న్యూస్**

పేదల కోసం ఉద్దేశించిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడాన్ని వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కూడిన మంత్రివర్గ ఉప సంఘం సోమవారం సమావేశమైంది. ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డి.జి, శాంతిభద్రతల ఐ.జీ., సివిల్ సప్లైస్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎం.డి., మారిటైమ్ బోర్డు సి.ఈ.ఓ., కస్టమ్స్ అధికారి, కాకినాడ పోర్టు అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నారు.

కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టులోని అయిదు వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఉన్న అంశంపై చర్చించారు. వేర్ హౌసుల్లో యంత్రాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని మారిటైమ్ బోర్డు, కాకినాడ పోర్టు అధికారులను మంత్రులు ప్రశ్నించారు. సార్టెక్స్ యంత్రాలను ఏర్పాటుపై విచారణ చేపట్టాలని, అందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## దుగ్గిరాల గ్రామంలో స్పీడ్ బ్రేకర్లను

# ఏర్పాటు చేయరా?



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలో ప్రజల సౌకర్యార్థం అస్తవ్యస్తంగా. నున్న రోడ్లను రిపేర్లను చేసే పనిలో నిమిత్తగా దుగ్గిరాల. గ్యాస్ కంపెనీ టింబర్ డిపో వరకు రోడ్లకు మెరుగులు దిద్దారు . నూతనంగా వేసిన రోడ్లపై వాహనాల వేగం నకు మించి వెళ్లడంతో ప్రజలు ప్రయాణికులు భయభ్రాంతులను వ్యక్తం చేస్తున్నారు .అతివేగంగా నడపడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రమాదాల నివారణకు రోడ్లపై ట్రాఫిక్ స్పీడ్ బ్రేకర్ల వేయాలంటూ ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు. పోలీస్ స్టేషన్ వద్ద బాలికో.న్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, ఎలిమెంటరీ స్కూలు ,పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్ , కిరాణా షాపులు ఉన్నందున బాలురు బాలికలు పాఠశాలకు వెళ్లే తరుణంలో అధిక రద్దీగా ఉన్నందున వాహనాలకు కళ్లెం వేసేందుకు స్పీడ్ బ్రేకర్లు అవసరమని, అదే విధంగా పంచాయతీ కార్యాలయము మండల పరిషత్ కార్యాలయము రెవెన్యూ కార్యాలయము.ల వద్ద మరొక స్పీడ్ బ్రేకర్ అవసర. మని ప్రజలు కోరుతున్నారు .శివాలయం కూడలి వద్ద తరసుగా ట్రాఫిక్కు స్తంభిస్తున్నందున ఎదురెదురుగా వచ్చే పోయే వాహనాలు తప్పుకునే వె సులుబాటు లేకపోవడం వలన రోడ్డుపై వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుచున్నందున రోడ్డుపై ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా శివాలయం సెంటర్లో మరొక స్పీడ్ బ్రేకర్ అవసరం.గా తెలుస్తుంది. ఏది ఏమైనా గ్రామంలో రోడ్లపై అధిక వేగంగా వెళ్లే వాహనాల.కు కళ్లెం వేసేందుకు స్పీడ్ బ్రేకర్లు ఎంతైనా అవసరం అంటూ ప్రయాణికులు, ప్రజలు విద్యార్థులు, పదేపదే కోరుచున్నారు.

# శిల్పారామంలో నూతన చైర్ పర్సన్ పరిశీలన

**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు శిల్పారామంలో సోమవారం రాష్ట్ర శిల్పారామాల నూతన సీఈవో వీ స్వామి నాయుడు ,నూతన చైర్ పర్సన్ చెరెడ్డి మంజుల రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గుంటూరు శిల్పారామం కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బందితో మాట్లాడారు. శిల్పారామం మొత్తం తిరిగి స్టాల్స్, బోటింగ్ పాండ్ గార్డెన్ పరిశీలించారు. బోటింగ్ పాండ్ ఏర్పాటు త్వరగా అయ్యే విధంగా తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించారు. ఫిర్యాదుల పుస్తకాన్ని సందర్శకులకు అందుబాటులో ఉంచాలని వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం ఏవో శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నాగార్జున , డీఈవో భవాని ఇతర సిబ్బంది ఉన్నారు.

